179. (364)

"నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము"
కీర్తనలు 51:10

పల్లవి: జీవపు దాత నా హృదయములోనికి రా
నూతన వెలుగు నూతన యనుభవమందరికి నిమ్ము

1. నూతన జన్మమును మా కొసగి - నూతనముగ మముచేయన్
నూతన ఆత్మ హృదయమునిమ్ము - నిను నే స్తుతియింపన్ ॥జీ॥

2. నూతన వ్యక్తిగ చేయుము ప్రభువా - లోకము చూచునట్లు
నూతన వస్త్రాహారము నిచ్చి - సుందరునిగ చేయుము ॥జీ॥

3. నూతన వాక్కులను మా కొసగి - నూతన గీతము నేర్పు
నూతన రాగమును మా కొసగి - నిత్యము స్తుతి పొందుము ॥జీ॥

4. నూతన శక్తిని అందరికొసగి - నూతన మార్గము జూపు
నీదు మహిమ కొరకై నాకు - నూతన నడకను నేర్పు ॥జీ॥

5. నూతన పాత్రగను నను జేసి - నీదు మహిమతో నింపు
నూతన ఆయుధముగ మము జేసి - శత్రువును ఓడించు ॥జీ॥